# ఇద్దరన్నదమ్ములు

## గుత్తా బాపినీడుచౌదరి

ఒక ఊరిలో యిద్దరన్నదమ్ములు ఉన్నారు. వారు పుట్టుకనుండి కడు బీదవారు. వారిలో మొదటి వాని పేరు గంటయ్య. రెండవ వాని పేరు గంగయ్య.

వారి బీదతనమును చూచి ప్రతి వారు జాలిపడేవారు. కాని సహాయము చేయవలసి వచ్చినప్పుడు మాత్రము ఏదో ఒకవిధముగా తప్పుకొనేవారు.

అట్లు తప్పుకొని తిరుగువారిని చూచి గంటయ్య మండిపడేవాడు. 'చూడు తమ్ముడూ! వారందరూ ముఖప్రీతి కబురులు ఎంత అందముగా చెబుతారో. సహాయము చేయవలసివచ్చినప్పుడు ఎట్లా పారిపోతారో! అలాంటివారివద్ద దేవుడు ధనము ఎందుకు ఉంచాడో నాకర్థము కాదు. దానధర్మములు చేయువారివద్ద ధనము ఉండదు' అంటూ గంటయ్య తమ్ముడు గంగయ్యతో ఒకసారన్నాడు.

'అన్నయ్యా! లోకమందు ఎవ్వరైనా అంతే. మనకు ధనం వచ్చినా అట్లే చేస్తాము. లేదు కాబట్టి యిట్లు అనుకుంటున్నాము గాని. ధనము లేని ఎవ్వరి కుండదు? వారు మనకు సహాయము చేయవలసివచ్చినప్పుడు తప్పుకు తిరగటములో ఏమీ ఆశ్చర్యము లేదు' అంటూ గంగయ్య సత్యవాక్కులు పలికాడు.

అదేసమయమున పార్వతీ పరమేశ్వరులు ఆ త్రోవన పోతూ వీరి సంభాషణ విన్నారు. పార్వతికి పెద్దవాని మాటయందు సత్యమున్నట్లు తోచింది. అందువల్ల ఆమె 'నాథా! అటువంటి నీతిపరునివద్ద డబ్బు ఎందుకు లేదు? నేను తప్పక అతనికి సహాయము చేస్తాను' అని శివునితో అన్నది.

'పార్వతీ! నీకు ఏమైనా మతి పోయినదా? పెద్దవాని మాటల యందు సత్యము లేశమయినా లేదు. చిన్నవాడు మాట్లాడిన మాటలు వేదవాక్కులు' అని శివుడు పార్వతితో అన్నాడు.

కాని పార్వతికి పెద్దవానిమాటల యందే సత్యమున్నట్లు తోచింది. అందువల్ల వెంటనే అతనిని ఒక కోటీశ్వరునిగా చేయదలచి ఒక బంగారు ముద్ద అతనికి దొరుకునట్లు చేసింది.

ఆ బంగారుముద్ద మూలముగా గంటయ్య కోటీశ్వరుడై భోగభాగ్యములను అనుభవింపసాగాడు. మరికొన్నిరోజులకు ఒక అందమైన యువతిని చూచి పెండ్లాడాడు.

అన్న ఉచ్ఛస్థితిచూచి గంగయ్య బీదతనమున ఉండియే మురియసాగాడు. ఉన్నత భావములు గల అన్నకు సిరి ప్రాప్తించినందుకు దేవుని వేనోళ్ళ పొగిడాడు.

భోగభాగ్యములతో తులతూగుతూ గంటయ్య తమ్మునిమాటయే మరిచాడు. కాని గంగయ్య ఎప్పటికైనా అన్న తనని పిలిపించి కావలసిన ధనము యిచ్చునని తలుస్తున్నాడు. ఇట్లు ఎన్నిరోజులు గడిచినా గంగయ్యకు అన్నవద్దనుండి పిలుపు రాలేదు.

దానధర్మములు చేయుటయందు మునిగి తనని మరిచాడేమోనని చివరకు గంగయ్య సమాధానపడ్డాడు. కాని 'గంటయ్య చాలా పిసినారి. చస్తున్నామన్నా వచ్చి మంచినీళ్లు యివ్వడ'ని కొందరినోళ్ల వెంట గంగయ్య విన్నాడు. అయినా నమ్మలేకపోయాడు.

అందువల్ల ఒకరోజున గంగయ్య గంటయ్యవద్దకు వెళ్లాడు. గంటయ్య "ఎవ్వరవు నీవు?" అని ప్రశ్నించాడు. గంగయ్య ఆశ్చర్యపోయాడు. అయినా అన్న పొరపాటున తనని ఆనమాలు పట్టలేకపోతున్నాడేమోయని "నేనే నీ తమ్ముడను గంగయ్యను" అన్నాడు ఎంతో ఆత్రంగా.

చిత్రకళాప్రదర్శనం చాలా అద్భుతంగా ఉందని అందరూ మెచ్చుకుంటున్నారు. అందులో ముఖ్యంగా ఒక చిన్న నీటిరంగులచిత్రం చాలా బాగుందని పలువురు విమర్శకులు దానిముందు నుంచుని పొగిడేస్తున్నారు. ఒకడు మాత్రం "అబ్బే. ఈ బొమ్మ ఏం బాగుంది?" అన్నాడు.

"ఎందుచేత?" అన్నాడు ఒక విమర్శకుడు.

"బొమ్మ చాలా చిన్నది."

"చిన్నబొమ్మలు బాగుండవనీ, పెద్దబొమ్మలే బాగుంటాయనీ మీరు ఏసూత్రాన్ని అనుసరించి విమర్శిస్తున్నారో తెలుసుకోవచ్చునా?"

"నేను విమర్శకుణ్ణి కాను. ఈ పక్కవీధిలో ఫ్రేములుకట్టే షాపువుందే. అది మాదే," అన్నాడు అతగాడు.

"ఏమిటీ! నీవు నా తమ్ముడవా? ధా ధా! నా కవమానము. నీకు ఏ విషయమునందు పోలిక ఉన్నది నాతో. ముందు అధికప్రసంగము చేయక బయటకు నడువు. లేదా గెంటించబడతావు" అని గంటయ్య గంగయ్యను ఎరిగివుండికూడా ధనమదముచే కటువుగా మాట్లాడాడు.

గంగయ్యకు అన్న ప్రవర్తన ఆశ్చర్యం కలిగించింది. ఆరోజున అన్న అన్నమాటలన్నీ జ్ఞాపకం వచ్చాయి. అయినా ఆ మాటలన్నీ అన్నకు జ్ఞాపకము చేయుటవలన లాభము లేదని గంగయ్య చరచరా బయటకు నడిచివచ్చివేశాడు.

"అవునైనా నిజము గ్రహించావా పార్వతీ! ధనము లేనంత సేపే ఎవ్వరు ఎన్ని కబురులు చెప్పినా. ధనం వచ్చునరికి తాపత్రయము ఎక్కువై పిసినారితనము ఏర్పడుతుంది. లేదా ధనమదము ఏర్పడుతుంది" అన్నాడు శివుడు చిరునవ్వుతో.

పార్వతి తన ఓటమికి కొద్దిగా సిగ్గుపడింది. అయినా ఆమెకు ఒక అనుమానము వచ్చింది. అందువల్ల ఆమె "నాథా! మీరు అన్నట్లు చిన్నవాని మాటలు నిజమయ్యాయి. కాని పెద్దవాని మాటలయందు లేశమయినా నిజము ఏమాత్రమునందునూ కన్పించదా?" అని భర్తను ప్రశ్నించింది.



"లేకేమి పార్వతీ. వారు సర్వసాధారణముగా డంబములు పలకరు. పలికిన వాక్కులు తిరుగులేక చేయుదురు. అటువంటి వారే గంగయ్యలాంటి వారు. చూడు అతనిబుద్ధి," అని ఈశ్వరుడు గంగయ్యను కోటీశ్వరుని చేశాడు. మరుక్షణమునే పార్వతి గంటయ్యను దరిద్రనారాయణునిగా మార్చివేసింది.

మేష్టారు: 1891 లో పుట్టిన మనిషికి ఇప్పుడెన్నేళ్లు చెప్పు?

బాబీ: ఆడమనిషా? మొగమనిషా?

* * *

లాయరు: ఏమయ్యా, నీ సైకిలు ఎత్తుకుపోయింది, ఈ ఆసామీయేనని గట్టిగా తెలుసా?

ఫిర్యాది: మీరు క్రాసు పరీక్షచేసేవరకూ అతనేదొంగ అనుకున్నానండి. ఇప్పుడు మాత్రం అసలు నాకు సైకిలే లేదేమోనని అనుమానంగా ఉందండి.

గంగయ్య ఐశ్వర్యమునకు అంతు లేకుండా వుంది. కాని గంగయ్య మాత్రము తనకున్న ఐశ్వర్యముతో భోగభాగ్యములతో గర్వించలేదు. అతడు ఆడంబరము లేక సామాన్య వస్త్రములను ధరించి అనాథ వస్త్రములేని వారిని ఆదరించి దానధర్మములు చేయసాగాడు.

అన్న ఐశ్వర్యములో ఉన్నాడని గంగయ్య అనుకున్నాడు. అయినా అన్న యోగక్షేమములు తెలుసు

## ★ ఇద్దరన్నదమ్ములు ★

కొనుటకు తానే ఒకరోజున స్వయముగా బయలుదేరాడు.

కాని యిదివరలో అన్న ఐశ్వర్యముతో తూగిన స్థలము వల్లకాడు వలె వుండటము చూచి ఆశ్చర్యపడ్డాడు.

అన్నకై గంగయ్య యింటికి వెళ్ళకుండా వెదుక నారంభించాడు. చివరకు ఒకచోట ఆహారము లేక స్పృహతప్పి పడివున్న గంటయ్యను చూచి గంగయ్యవిచారించి అన్నను భుజముపై ఎత్తుకొని యిల్లుచేరాడు.

తరువాత అన్నకు స్నానము చేయించి మంచి బట్టలు యిచ్చి, భోజనముపెట్టి "అన్నా! నా కైశ్వర్యము దైవకృపవల్ల వచ్చినది. కావున నా ఐశ్వర్యములో నీకు కూడా వాటా కలదు. కావున నీ వాటా నీవు పుచ్చుకొనుమ"ని గంగయ్య వినయముగా పలికాడు.

అతని మాటలు విని గంటయ్య ఆశ్చర్యపడ్డాడు. తమ్ముని కసిరి కొట్టిన విషయము అతని మనస్సును బాధింపజొచ్చింది.

"గంగయ్యా! నీకు నేను ధనమదముచేత చేసిన అన్యాయము క్షమింపరానిది. కావున నన్ను ఈ దీనతనముచేతనే కుళ్ళి కృశించి చావనీ" అని గంటయ్య దుఃఖించాడు.

"అన్నా! గతము మరిచిపో! తప్పులు ఎవ్వరికైనా పరిపాటి. కావున మనవద్ద వున్న ధనముతో మనము భోగములు అనుభవించుచూ యితరులకు కూడా సహాయము చేద్దాం" అని గంగయ్య పలికాడు.

"తమ్ముడూ! నీ యిష్టమే నా యిష్టము" అని గంటయ్య అన్నాడు. ఆ రోజునుండి గంటయ్య గంగయ్యలు తోటిమానవులకు విరివిగా సహాయ పడుతున్నారు.

అదంతా చూచి పార్వతి "నాథా! మీరు చెప్పిన మాటలు నిజము. నిజముగా గంగయ్య బుద్ధి చాలా విశాలమయినది" అన్నది భర్తతో. ★


**బొల్లి (తెల్ల మచ్చలు)**

సమస్త చర్మవ్యాధులకు పురాతన చికిత్స

క్యాటలాగు, సలహా ఉచితం.

**జి. వి. రెడ్డి & కో., (రిజిష్టర్డ్)**

"భాస్కరాశ్రమం"

గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా


### గుమ్మడికాయల దొంగ

"ఏరా. చిన్నబాబూ. నిన్న మధ్యాహ్నం నువ్వెక్కడ కెళ్లావురా?"

"అబద్ధం. పచ్చి అబద్ధం. మీకెవరు చెప్పారు? అంతా ఉత్తదే...పితూరీ నమ్మకండి"

బ్రిటిష్ విదూషకుని విచిత్రగాథ:

## నవ్యతత్వార్థము...

రెండవ ఎడ్వర్డ్ దర్బారులో స్కోగన్ అనే విదూషకుడు ఉండేవాడు. ఒకసారి ఈ విదూషకుడి భార్యను చూడాలని మనసుపోయింది రాణిగారికి.

"తప్పకుండా పిల్చుకువస్తానండి అయితే ఒక్కముక్క ముందుగా చెప్పాలి. నా భార్యకి చెముడు. బహ్మచెముడు" అన్నాడు స్కోగన్.

మర్నాడు భార్యను వెంటపెట్టుకొచ్చాడు.

మహారాణి ఇసబెల్లా, అతిరాగాలే, ముందుకువంగి, గొంతెత్తి గట్టిగా పలకరించింది.

స్కోగన్ భార్య ఠంబేలెత్తిపోయింది రాణిగారి గావుకేకకి. "నాకేం చెముడనుకున్నారా?" అని రాణిగారిని మించిన స్థాయిలో ఎదురుకేక పెట్టింది. నిజానికి స్కోగన్ భార్యకు ఉన్నది బ్రహ్మచెముడు కాదు. పిచ్చకోపం.

రాణిగారికి నిజం తెలియగానే రాజుగారికి చెప్పారు. రాజుగారు మండిపడి అప్పటికి ఊరుకున్నారు. మర్నాడు స్కోగన్ వచ్చేసరికి, వేటకుక్కల్ని ఉసికొల్పడానికి ఏర్పాట్లుచేయించారు.

స్కోగన్ ఈ సంగతి ఎలాగో పసిగట్టేశాడట. అంచేటా మర్నాడు ఒక ఏపైన జింకపిల్లని వెంటబెట్టుకుని ఉద్యానవనంలోకి వెళ్ళాడు. ఒక్కసారిగా కుక్కలు ఉసికొల్పబడ్డాయి. వెంటనే స్కోగన్ జింకని వదిలిపెట్టాడు.

దాంతో, అక్కడున్న కుక్కలన్నీ జింక వెంటబడిపోయాయి. ఇది జరిగిన కొన్నాళ్లకు స్కోగన్ ఇంగ్లాండ్ వదిలి ఫ్రాన్స్ వెళ్లాడు.

"మళ్లీ ఇంగ్లీషుగడ్డమీద కాలుమోపితే మరణశిక్షే" అని అతనికి కబురు పంపబడింది.

మొండికెత్తిన స్కోగన్, ఫ్రాన్సులో బురద ఓ బుట్టెడైతే చేతబట్టుకుని ఓడ ఎక్కాడు. ఇంగ్లాండ్‌లో దిగేముందు,— ఈ గడ్డమీద కాలుమోపరాదు కాబట్టి— ఫ్రెంచి బురద బూట్లకి పట్టించుకుని మరీ దిగాడు.

తరవాత, ఒక శవపేటికలో కూర్చుని, దాన్ని, రాజుగారువెళ్లేదారిలో పెట్టించాడు.

స్కోగన్ శవం అందులోఉందని, రాజుగారికి, ఒక వ్యక్తి చెప్పగానే, రాజుగారు స్కోగన్‌ను క్షమించారు.

క్షమాదానం జరిగిన ఉత్తర క్షణాన స్కోగన్ బయటకు వచ్చిరాజుకు నమస్కరించాడు. ★